# 461.

హెబ్రీ 12:1,2

1. క్రీస్తుని చూచుచు సాగివెళ్లెదను - సీయోను యాత్రలో
   లోకమున్ విడిచి చేరుకొందును మహిమ దేశమున్
   క్రీస్తుని అనుగ్రహములో సురక్షిత హస్తములలో
   మహానందముతో స్తుతించుచు చేరుదు నా దేశమున్

పల్లవి:ఎంతో సుందర జీవితము - మహిమతో నిండినది
    సదా సర్వదా క్రీస్తుతో నుండి
    మహిమ పరచెదను - మహిమలో నుండెదను

2. దుఃఖ శ్రమలలో నన్ను రక్షించు దాగుచోటు ఆయనే
   సంకటక్లేశ పరీక్షలలో జయము పొందెదను
   ప్రభునికై జీవించెదను ఆయన అడుగు జాడలలో
   ఆత్మ ప్రాణ శరీరము లర్పించి ఆయనను సేవింతును

3. యాత్రికుడను ఈ జగమందు - పరవాసినైతి నేను
   స్వల్పజీవితము భువియందు గడిపి - చేరుదున్ ఆ దేశమున్
   నాకై విజ్ఞాపనము చేయు - మహా యాజకుడు యేసునితో
   తోడి వారసుడనై ఆయనతో - నిత్యము ఏలెదను